# మినీ కథ

# అయ్యో చిట్టి

జె.ఎస్.వి. ప్రసాద్

గుమ్మానికి ఆనుకు నిలబడి ఎదురు చూస్తోంది రాజమణి.

అలా నుంచుని ఎదురు చూడడం ఏ సంవత్సరాల్నుంచీ ఆమెకు అలవాటే ఐనా ఆరోజు మాత్రం చాలా బాధగా ఉంది.

మొదట్లో-పొంగి పొర్లుతున్న తన తొలి యవ్వనానికి "కనకరాజు"నే ఆనకట్ట వెయ్యడం కోసం తమ "పెరటి" గుమ్మానికి ఆనుకుని నిలబడేది రోజూ....

తర్వాత - మసక మసక సంపాదనతో ముసలి తండ్రి ఎలాసూ తన పెళ్ళి చెయ్యలేడని ఓ నిశ్చయానికి వచ్చేసి, కనకరాజుతో దూరానికి ఎగిరిపోయి.. కొన్ని రోజులు 'ప్రేమని తిన్నాకా' అసలు తిండికి సంపాయించడానికి ఉదయం వెళ్ళిన కనకరాజు సాయంత్రం తిరిగి వచ్చే వరకూ ఎదురుచూస్తూ నిలబడేది గుమ్మంలో...!

ఆ తర్వాత-ఏడాది తిరక్కుండానే ఓ చిట్టితల్లికి తల్లయ్యాకా...నాలుగో నాటికల్లా మాయమైపోయిన "మొగుడి" కోసం కళ్ళలో వత్తులు వేసుకుని ఆరునెల్లపాటు ఎదురు చూసింది గుమ్మంలో నిలబడే ..!!

ఆ పై తర్వాత-ఎన్నాళ్ళనుంచో బకాయి పడిపోయిన ఇంటిఅద్దె తీర్చడం కోసం తప్పని సరి పరిస్థితుల్లో-ఇల్లుగలాయనకి - తన శరీరం మీద సర్వహక్కులూ ఇచ్చేసుకుంది. కొన్నాళ్ళకు బాకీ తీరిపోయింది, తన శరీరం శరీరంలాగే (?) మిగిలిపోయింది-ఇదీ బాగానేఉంది అనుకుంది రాజమణి, ఆ తర్వాత 'పాల'బాకీ- వెచ్చాల కొట్టు బాకీలు కూడా ఆ పద్ధతిలోనే తీర్చేసుకుంది.

అలవాటైతే 'బాధ' కూడా 'హాయి'గానే ఉంటుందనే 'నీతి'కి వచ్చేసిందప్పటికే !

అందుకే జీవనోపాధి కోసం ఆ మార్గాన్నే ఎన్నుకుంది, అప్పట్నుంచీ రోజూ చేసేపనే అది......గుమ్మానికి ఆనుకుని నిలబడి ఎదురు చూడడం....!

కొన్నాళ్ళ క్రితం వరకూ రోజులు మామూలుగానే దొర్లిపోయాయ్. మధ్యలో ఎక్కణ్ణుంచి మొదలయ్యిందో గతుకుల-ముళ్ళ బాట....!

* * *

అప్పటికి నాలుగోసారి కుడికాలిమీద బరువుని ఎడమకాలిమీదకు మార్చుకుంది "రాజమణి"

కాసేపు కూర్చొంది-కూర్చొంటే కనబడ నేమో...నని మళ్ళీ నుంచుంది. తలుపుచాటై పోయిందేమోనని కొంచెం ముందుకు వచ్చింది, ఆలంబనలేని నడుము నిలబడలేకపోతే-మళ్ళీ వెనక్కి జరిగింది.

మగపురుగు కనబడగానే ఆశతో అడుగు ముందుకేస్తోంది. ఎవరి 'చూపైనా తనమీదపడితే వెంటనే' పలకరిస్తోంది .. "ఓసారిలా వస్తారా" అని, కానీ...ఆమె ప్రయత్నాలేవీ ఫలించడం లేదవాళ ; పాత ఒకరోత కనుక కొన్ని తెలిసిన మొహాలు, మొహాలు తిప్పుకుని వెళ్ళిపో తున్నాయ్, కొన్ని చూపులు మాత్రమే ఏసిరి పోతున్నాయ్.

ఆమెకి దిగులేసింది ..ఆమెకి జాలేసింది... తనకోసంకాదు...చిట్టితల్లి కోసం,

తనకేసి దిగులుగా - జాలిగా చూసిన తల్లితో చిట్టితల్లి అంది.

"కాళ్ళు లాగుతుంటే కూర్చోమ్మా..."

"కూర్చుంటే ఎవరొస్తారమ్మా...!?"

అప్రయత్నంగా జవాబిచ్చింది తల్లి.

కొద్దిక్షణాలపాటు తల్లి మొహంలోకి తదేక దీక్షగా చూసింది చిట్టితల్లి.

"కూర్చుంటే ఎవరూ రారామ్మా...? అడి గింది అనుమానంగా, భయంగా, తనకేసి చూస్తూ వెళుతున్న ఓ యువకుడికి "తమ" భాషలో ఏదో సైగ చేస్తున్న రాజమణి కూతురికి జవాబియ్య లేదు.

"రారేమో...?!" అన్న జవాబు తనకి తనే చెప్పుకున్నాకా ఈసారి చిట్టితల్లికి దిగు లేసింది...భయమేసింది...ఆకలేసింది.

"అమ్మో...ఎవరూ రాకపోతే ఎలా అన్నం తినడమెలా ??" అన్న ప్రశ్న పెద్ద భూతంలా- ఆ "చిన్ని" మనసుని తొలిచెయ్యసాగింది.

ఇంటిలోని ఖాళీ గిన్నెలవైపు 'దీనం'గా చూసింది. వీధిలోని మనుషులవైపు 'ఆశ'తో చూసింది.

ఎవరైనా వస్తే తమ కడుపులు నిండడం, రాకపోతే కడుపులు మండడం ఆ పసిదానికి అనుభవమే....! అందుకనే పదే పదే కోరుకుం టోంది మనసులో...

"ఒక్క నాన్నైనా వస్తే బావుండును....!" అని...తనకు తెలిసినంతలో ఎవరైనావస్తే జరి గేదేమిటో గుర్తొచ్చి ఆ పిల్ల నోటిలో నీళ్ళూ రాయ్.

ఏ నాన్నైనావస్తే, ముందుగా తనకో పది పైసలిస్తాడు...ఇమ్మని "అమ్మ" చెపుతుంది. తను వీధి చివర బడ్డీకొట్టుకు వెళ్ళి ఏమైనా కొనుక్కుని తిని అక్కడే కాసేపు కూర్చుని వచ్చేసరికి నాన్న వెళ్ళిపోతాడు. ఏ నాన్నతోటీ మాట్లాడ నివ్వదు అమ్మ. అప్పుడసలు తనని ఇంట్లోనే ఉండనివ్వదు...!

నాన్న వెళ్ళిపోగానే అమ్మ బైటికివెళ్ళి, బియ్యం-పకోడీలు తెస్తుంది. గంజి అన్నంలో పకోడీలు ఎంత బాగుంటాయో....?! ప్చ్ రెండ్రోజులైంది అన్నంతిని-ఇవాళైనా ఏ నాన్నైనా వస్తాడో రాడో... ?


ఆశగా మళ్ళీవీధిలోకి చూడసాగింది చిట్టి తల్లి.

తల్లి మనసుకి పసిదాని ఆరాటం తెలు స్తూనే ఉంది, నీరసంతో మసకబారుతున్న కళ్ళకి ఆమె మొహంలోని ఆకలి కనబడుతూనే ఉంది.

తనేం చెయ్యగలదు...? ఆశల తలుపుకి తనువిచ్చి నిలబడడం తప్ప...?

తమ ఖర్మేమో...ఆరోజు ఆ వీధిలో జన సంచారం కూడా తక్కువగానే ఉంది...తిరిగే కొద్దిమందీ కూడా హఠాత్తుగా ప్రవరాఖ్యులై పోతున్నారు.

క్షణక్షణానికి శరీరంలోని సత్తువ దిగజారి పోసాగింది రాజమణికి. కళ్ళుబైర్లు కమ్మ



# తల్లి



సాగాయ్, కాళ్ళు నిలబడలేమంటూ మారాం చేస్తున్నాయ్. ఆమెకు అర్థమవుతోంది - తను శోషొచ్చి పడిపోబోతున్నాననని ... మనసులోనే ఆక్రోశిస్తూ వేడుకుంది కనుపించని దేవుణ్ణి,... "ఓ దేవుడా...ఎవరైనా ఒక్కడు...ఒక్కడొచ్చే వెళ్ళేవరకూ కాస్త ఓపికివ్వు తండ్రీ...!"

మరో రెండు నిముషాలకి రెండు కాళ్ళూ పట్టుతప్పి కుప్పకూలిపోతున్నప్పుడు అర్థమైందామెకి తన మొరదేవుడాలకించలేదని. ఠంగ్ మంటూ తలనేలకి తగిలి...కళ్ళు గిర్రున తిరిగి రెప్పలు మూసుకుపోతుండగా...భయంగా తన వైపు చూస్తున్న కూతురుకి సైగజేసింది రాజమణి"దాహం...!"అంటూ.,

మూలనున్న కుంతలోంచి కొంచం నీళ్ళు తెచ్చి తల్లి నోట్లో పోసింది చిట్టితల్లి.

గుటక వేస్తూనే మగత మగతగా మగతలోకి జారిపోయింది పిచ్చితల్లి. !

ప్రక్కనే కొద్దిసేపు మౌనంగా కూర్చుని, తర్వాత నెమ్మదిగా తల్లికి మెలకువ తెప్పించడానికి ప్రయత్నించసాగింది చిట్టితల్లి. క్రమంగా ఆమెలో భయం చోటుచేసుకోసాగింది...అమ్మా లే... అమ్మా ... నుంచో అమ్మా ... లేకపోతే నాన్నెవరూ రారమ్మా... ! ఆకలమ్మా... , అంటూనే ఉంది ..ఆమె ప్రయత్నాలేవీ ఫలించడంలేదు.

ఆ చిట్టి మనసులో ఒకటే ఆలోచన, గుమ్మంలో నుంచోపోతే నాన్నరాడు... నాన్న రాకపోతే...తమకి అన్నం ఉండదు...అంతే...!

• • • •

చాలాసేపటికి కొద్దిగా స్పృహలోకి వచ్చి.. బలవంతంగా కనురెప్పలు విప్పుతుంటూ చుట్టూ చూసింది రాజమణి. హఠాత్తుగా ఆమె దృష్టి ఒకచోట ఆగిపోయింది. ఫెళ్ళున ఇంటికప్పు కూలి మీదపడిపోయింది. అదే క్షణంలో ధరణీ గర్భంచలించిపోయేలా పెళ్ళుమనే శబ్దంతో పెద్ద విస్ఫోటం... ?!

దేవుడిలాంటి కరకు కసాయి వాడొకడు తన సరదాకోసం పదునులేని కత్తితో అమాయకపు 'మేక' తలను 'సగం' మాత్రమే నరికితే...? ఆ మేకతల్లి హృదయం విదారకంగా అరచినట్టు ..!

ఒళ్ళు జలదరించేలా... !

రక్తం గడ్డకట్టేలా... !!

గుండె నీరయ్యేలా .. !!!

దేవుడి చెవులు బద్దలయ్యేలా... ! భయంకరంగా... !! నిశ్శబ్దంగా... !!! కేకపెట్టింది రాజమణి తల్లి మనసు.. !

గుమ్మానికి ఆనుకుని అచ్చం తనలాగే నిలబడి...దారేపోయే వాడనెవరినో అచ్చం తనలాగే "ఓసారిలా వస్తారా ..?" అంటూ పలకరిస్తోంది చిట్టితల్లి ...! అచ్చం తనలాగే...అచ్చం తనలాగే... అ .చ ..చ్చ ..మ్ ...త

న ...లా...గే ..ఎ...ని...మి.. .

దే...ళ్ళ...చి...ట్టి...

త...ల్లి ... ! హ...య్యో..... !



[గతవారం తరువాయి]

## ముక్కు

మొహంచూసి అంతా చెప్పేయొచ్చు




1. సూటిగావుండే నాసిక: ఆర్థికంగ విజయవంతం కౌతారు జీవితంలో నిజాయితీపరులు, తూచినట్లు ప్రవర్తిస్తారు. ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు.



2. గట్టిగావుండే నాసిక : ఎముక స్పష్టంగా కనిపించే నాసిక కలిగిన స్త్రీలు అహంకారులు. నిర్లక్ష్యభావం కలిగివుంటారు. ఇతరుల భావాలని లెక్కచెయ్యరు. స్వయంగా నిర్ణయాలు తీసుకుని, ముందుకి సాగిపోతారు.



3. గ్రద్దముక్కు : వ్యాపారంలో రాణిస్తారు. కోపిష్టి, సూటిగా జవాబుచెప్పగలవారు, స్వార్థపరులు. కామవాంఛ అధికం. ధనాపేక్ష్యత, అధికారం పిచ్చి పొత్తు.




4. పొట్టిముక్కు: జీవితాన్ని ప్రేమిస్తారు అధికంగా. విశాల హృదయం కలిగివుంటారు. ఆశాజీవులు. అందరితో కలిసిపోయి మనసువిప్పి మాట్లాడగలుగుతారు. శృంగారపరమైన ఆలోచనలు హద్దుదాటితే ప్రమాదంలో చిక్కుకుంటారు. ధనవంతులుకావటం కష్టం కానీ సుఖజీవనం.



5. పొడుగాటినాసిక : ఆలోచనాపరులు. మెదడు మనసుని శాసిస్తుంది. ఇతరుల స్వభావం నైజం అర్థంచేసుకోలేరు. పనిగట్టి పాలు తాగటం కన్నా, నిలబడి నీరు తాగటం మేలు అని నమ్ముతుంది మనస్తత్వం.



6. వంకరముక్కు: జాలిహృదయం. దానధర్మాలు అధికం. మృదువైన స్వభావంతో ఆకర్షణీయంగా అనుపిస్తారు. విలాసంగా గడపాలను జీవితాన్ని. కష్టాలని తట్టుకోగల గుండెధైర్యం వుంటుంది. సహాయంచేసే సద్గుణం కలిగివుంటారు.



7. గుండ్రటి ముక్కు : చివర గుండ్రంగా నాసికవున్న స్త్రీలు. అందరినీ ఆదరంగా, ఆప్యాయంగా స్వీకరించగల స్వభావం. జాలిహృదయం. ఆర్థికంగా కష్టమైన జీవనం. అయినా నవ్వే జీవన విధానం వీరిది.

(వచ్చేవారం నోరు)

బి. శమా